


# కీర్తన

**పరలోకమందు నిత్యము దేవదూతలచేత సుత్తియించబడుతున్న యేసయ్యకు మహిమ కలుగును గాక!**

**మూలవాక్యము: మత్తయి 26:30** అంతట వారు కీర్తన పాడి ఒలీవల కొండకు వెల్లిరి.

**వారు అంటే ఎవరు ?**

**యేసు క్రీస్తు మరియు 11 మంది శిష్యులు మరి 12 వ వాడు యూదా ఎక్కడ ? ప్రభువుని అప్పగించటానికి ప్రధాన యాజకులను జనులను తీసుకురావడానికి వెళ్లాడు. ప్రభువు కూడా కీర్తన పాడితే మీరు మరి పాడుతున్నారా ? వాక్యంలో కీర్తనలు ఎప్పుడు పాడాలో నేర్చుకుందాం.**

**కీర్తనలు ఎప్పుడు పాడాలి ?**

1. **దేవుడు మన కొరకు అద్భుతములు చేసినప్పుడు కీర్తనలు పాడాలి – మిర్యాము : నిర్గమ 15:20** మరియు అహరోను సహోదరియు **ప్రవక్తియునగు మిర్యాము తంబురను చేత పట్టుకొనెను. స్త్రీలందరు తంబురలతోను నాట్యములతోను ఆమె వెంబడి వెళ్లగా**
2. **శ్రమకు మరణమునకు సిద్ధమైనప్పుడు పాటలు పాడాలి – క్రీస్తు : మత్తయి 26:30** అంతట వారు కీర్తన పాడి ఒలీవల కొండకు వెల్లిరి.
3. **శత్రువుల ఉల్లాసం కొరకు కీర్తనలు పాడాలి : కీర్తన 137:3** అచ్చట మనలను చెరగొన్నవారు ఒక కీర్తన పాడుడి అనిరి మనలను బాధించినవారు **సీయోను కీర్తనలలో** ఒకదానిని మాకు వినిపించుడి అని మనవలన ఉల్లాసము గోరిరి.
4. **విజయోత్సహంతో ఉన్నప్పుడు కీర్తనలు పాడాలి : న్యాయా 11:34** యెఫ్తా మిస్పాలోనున్న తన యింటికి వచ్చినప్పుడు అతని కుమార్తె **తంబురలతోను నాట్యముతోను** బయలు దేరి అతనిని ఎదుర్కొనెను. ఆమె గాక అతనికి మగ సంతానమేగాని ఆడు సంతానమేగాని లేదు.
5. **దేవుని ఆవరణములో ప్రవేశించేప్పుడు కీర్తనలు పాడాలి: కీర్తన 100:4** కృతజ్ఞతార్పణలు చెల్లించుచు ఆయన గుమ్మములలో ప్రవేశించుడి **కీర్తనలు** పాడుచు ఆయన ఆవరణములలో ప్రవేశించుడి ఆయనను స్తుతించుడి ఆయన నామమును ఘనపరచుడి.
6. **ఒకరినొకరు హెచ్చరించుకునేప్పుడు కీర్తనలు పాడాలి : ఎఫెసి 5:19** ఒకనినొకడు **కీర్తనల తోను** సంగీతములతోను ఆత్మసంబంధమైన పాటలతోను హెచ్చరించుచు మీ హృదయములలో ప్రభువునుగూర్చి పాడుచు కీర్తించుచు, మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట సమస్తమునుగూర్చి తండ్రియైన దేవునికి ఎల్లప్పుడును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, క్రీస్తునందలి భయముతో ఒకనికొకడు లోబడియుండుడి.
7. **సంతోషం కలిగితే కీర్తనలు పాడాలి : యాకోబు 5:13** మీలో ఎవనికైనను శ్రమ సంభవించెనా? అతడు ప్రార్థనచేయవలెను; **ఎవనికైనను సంతోషము కలిగెనా? అతడు కీర్తనలు పాడవలెను**




8. **ఒకనికి ఒకడు బోధించునప్పుడు కీర్తనలు పాడాలి: కొలస్సి 3:16** సంగీతములతోను కీర్తనలతోను ఆత్మసంబంధమైన పద్యములతోను ఒకనికి ఒకడు బోధించుచు, బుద్ధి చెప్పుచు కృపా సహితముగా మీ హృదయములలో దేవుని గూర్చి గానము చేయుచు, సమస్తవిధములైన జ్ఞానముతో క్రీస్తు వాక్యము మీలో సమృద్ధిగా నివసింపనియ్యుడి.
9. **చెరసాలలో కీర్తనలు పాడాలి: అ. కా 16: 25** అయితే మధ్యరాత్రివేళ పౌలును సీలయు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచునుండిరి; ఖయిదీలు వినుచుండిరి.
10. **జీవిత కాలమంతయు కీర్తనలు పాడాలి: కీర్తన 104:33** నా జీవితకాలమంతయు నేను యెహోవాకు కీర్తనలు పాడెదను నేనున్నంత కాలము నా దేవుని కీర్తించెదను.

**ఎలా పాడాలి :**

- **గొంతెత్తి బిగ్గరగా : కీర్తన 132:16** దాని యాజకులకు రక్షణను వస్త్రముగా ధరింప జేసెదను దానిలోని భక్తులు **బిగ్గరగా ఆనందగానము చేసెదరు.**
- **ఆత్మతో : 1 కొరింథీ 14:15** కాబట్టి **ఆత్మతో ప్రార్థన చేతును**, మనస్సుతోను ప్రార్థన చేతును; ఆత్మతో పాడుదును, మనస్సుతోను పాడుదును.
- **మనస్సుతో : 1 కొరింథీ 14:15** కాబట్టి ఆత్మతో ప్రార్థన చేతును, **మనస్సుతోను ప్రార్థన చేతును**; ఆత్మతో పాడుదును, మనస్సుతోను పాడుదును.

**ముగింపు :**

1. **పరలోకంలో కూడా కీర్తనలు ఉన్నాయి : ప్రకటన 14:3** వారు సింహాసనము ఎదుటను, ఆ నాలుగు జీవుల యెదుటను, పెద్దల యెదుటను ఒక క్రొత్త కీర్తన పాడుచున్నారు; భూలోకములో నుండి కొనబడిన **ఆ నూట నలువది నాలుగువేలమంది తప్ప మరి ఎవరును ఆ కీర్తన నేర్చుకొనజాలరు.**
2. **పరలోకంలో మోషే కీర్తన మరియు గొఱ్ఱెపిల్ల కీర్తన: ప్రకటన 15:4** ప్రభువా, నీవు మాత్రము పవిత్రుడవు, నీకు భయపడని వాడెవడు? నీ నామమును మహిమపరచనివాడెవడు? నీ న్యాయవిధులు ప్రత్యక్షపరచబడినవి గనుక జనములందరు వచ్చి నీ సన్నిధిని నమస్కారము చేసెదరని చెప్పుచు, దేవుని దాసుడగు **మోషే కీర్తనయు గొఱ్ఱెపిల్ల కీర్తనయు పాడుచున్నారు.**
3. **పరలోకంలో వీణెలు ఉన్నాయి : ప్రకటన 15:2** మరియు అగ్నితో కలిసియున్న స్పటికపు సముద్రము వంటిది ఒకటి నేను చూచితిని. ఆ క్రూరమృగమునకును దాని ప్రతిమకును దాని పేరుగల సంఖ్యకును లోబడక వాటిని జయించినవారు **దేవుని వీణెలు** గలవారై, ఆ స్పటికపు సముద్రమునొద్ద నిలిచియుండుట చూచితిని.

   *ప్రకటన 5:8* ఆయన దానిని తీసి కొనినప్పుడు ఆ నాలుగుజీవులును, **వీణెలను**, ధూప ద్రవ్యములతో నిండిన సువర్ణపాత్రలను పట్టుకొనియున్న ఆ యిరువదినలుగురు పెద్దలును, ఆ గొఱ్ఱెపిల్ల. యెదుట సాగిలపడిరి. ఈ పాత్రలు పరిశుద్ధుల ప్రార్థనలు.

మీ సంఘం లో అందరు కలిసి కీర్తనలు పాడుతున్నారా. లేక choir వారు మాత్రమే పాడుతున్నారా. వాయిద్యాలు ఉన్నాయా? లేవా? పరలోకంలోనే వీణలుంటే మన సంఘంలో లేకపోతే ఎలా? వాయిద్యాలు ఉండకూడదు అనేది తప్పుడు బోధ. పట్టించుకోకండి. దేవున్ని మహిమపరచండి.

4. **ఆరాధనకు క్రమం ఉండాలి : 1 కొరింథీ 14:26** సహోదరులారా, యిప్పుడు మీలో ఏమి జరుగు చున్నది? మీరు కూడి వచ్చునప్పుడు ఒకడు ఒక కీర్తన పాడవలెనని యున్నాడు; మరియొకడు బోధింపవలెనని యున్నాడు; మరియొకడు తనకు బయలు పరచబడినది ప్రకటనచేయవలెనని యున్నాడు; మరియొకడు భాషతో మాటలాడవలెనని యున్నాడు; మరియొకడు అర్థము చెప్పవలెనని యున్నాడు. సరే; సమస్తమును క్షేమాభివృద్ధి కలుగుటకై జరుగనియ్యుడి.

ప్రతి లెంట్ లో ఉదయ, మద్యాహ్న, సాయంత్ర వేళల్లో ఆరాధన క్రమాన్ని ఒంట బట్టించుకోండి. ఇది మీకు ఆశీర్వాదకరము. రానున్న దినాల్లో మీరు సంఘాలు స్థాపించాలి. నడిపించాలి. కనుక ఈ లెంట్ లో సంఘ ఆరాధన నేర్చుకోండి. దేవునికి మహిమకరంగా జీవించండి. సర్వాధికారియైన దేవుడు మీకు కృప దయచేయును గాక !ఆమెన్ ఆమెన్ ఆమెన్.

